క్లుప్తంగా...

సుభాష్‌నగర్ బీజేపీ నూతన కార్యవర్గం

జీడిమెట్ల: సుభాష్‌నగర్ (130) డివిజన్ బీజేపీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ప్రకటించారు. డివిజన్ అధ్యక్షుడిగా శాంపూర్ విజేందర్‌రెడ్డిని రెండోసారి నియమించారు. ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ శ్రీమతి శిరీష, ప్రధాన కార్యదర్శిగా పొల్కం విఘ్నేష్ ముదిరాజ్, కోశాధికారిగా అనిమిశెట్టి రామాంజనేయులు, సెక్రటరీలుగా కుందన్‌దాస్, శారదారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా రాహుల్, మోహన్, ప్రసాద్‌రాజు, చంద్రశేఖర్, రామచంద్రుడు, మహేశ్‌పటేల్, పరశురాం, అజయ్‌బాబు, మౌనిక, లత, వీరేశం, జహశ్రీమోహన్, భద్రయ్య, శ్రీనివాస్‌ను నియమించారు.

భగత్‌సింగ్‌నగర్ అడ్‌హక్ కమిటీ ఏర్పాటు

చింతల్: భగత్‌సింగ్‌నగర్ సంక్షేమ సంఘం కాలపరిమితి ముగియడంతో ఆదివారం వివిధ పార్టీల నాయకులు, బస్తీ సీనియర్ నాయకులతో అఖిలపక్షం సమావేశం జరిగింది. ఇందులో భాగంగా తదుపరి ఎన్నికల కోసం కాలనీ ప్రజల ఆధ్వర్యంలో అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ మెంబర్లుగా వెంకటేశంగౌడ్, కోడి ఆదిత్య, ఎల్లారెడ్డి, సుభాష్, శ్రీధర్ గౌడ్, చంద్రమౌళి, వెంకటేశ్వర్లుగౌడ్, దేవయ్య, భూమయ్య, వెంకటేశం నేత, ఇస్మాయిల్, మూర్తి, ఆంజనేయులు, రమణి నియమితులయ్యారు. బస్తీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు కమిటీ కృషి చేయనున్నది. సమావేశంలో బస్తీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, రవీందర్ రెడ్డి, ప్రభాకర్, వెంకట్‌రెడ్డి, వరదరాజ్, ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

‘అక్రమంగా తీసుకున్న అనుమతులు రద్దు చేయాలి’



ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతినగర్ రోడ్డు నుంచి నాగార్జున హోమ్స్ చౌరస్తా, నిజాంపేట్ రోడ్డువరకు 60 అడుగుల రోడ్డులో భవనాల నిర్మాణానికి అనుమతులు ఇస్తున్నారు. కానీ వెంకట ప్రణీత్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మాత్రం వారికి 100 ఫీట్ల మాస్టర్ ప్లాన్ అని చూపించి జీ+37 ఫ్లోర్ల బహుళ అంతస్తుల నిర్మాణానికి అనుమతులు తీసుకున్నారు. వారి వ్యాపార లబ్ధి, స్వప్రయోజాల కోసం అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టించి అక్రమ పద్ధతిలో తీసుకున్న అనుమతులు వెంటనే రద్దు చేయించాలని కోరుతూ ఆదిత్యనగర్ కాలనీవాసులు ఆదివారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొడ్డి దారిన అనుమతులు తెచ్చుకుని బహుళ అంతస్తులు నిర్మిస్తున్న ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. ఆదిత్యనగర్, నాగార్జున హోమ్స్, పరిసర ప్రాంతవాసులు జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారన్నారు. అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టించి అక్రమ పద్ధతిలో తీసుకున్న అనుమతులు వెంటనే రద్దు చేయాలన్నారు.

రాందేవ్‌రావ్ ఆస్పత్రిలో మెగా క్యాంపు



కూకట్‌పల్లి: ప్రపంచ మెనోపాజ్ దినోత్సవం సందర్భంగా నేషన్స్ బెనిఫిట్స్ ఆధ్వర్యంలో రాందేవ్ రావ్ హాస్పిటల్‌లో ఆదివారం ఉదయం ఉచిత మెనోపాజ్ మెగా క్యాంప్ నిర్వహించారు. నేషన్స్ బెనిఫిట్స్ హెచ్‌ఆర్, వైస్ ప్రెసిడెంట్ విజయ శ్రీ పత్తికొండ హాజరయ్యారు. క్యాంప్‌ను లక్ష్మీ కమలాకర్ ప్రారంభించగా డా. ఛాయాదేవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పత్తికొండ మాట్లాడుతూ.. తల్లి ఆరోగ్యంగా ఉంటే, కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. డాక్టర్ ఛాయాదేవి క్యాంపును స్పాన్సర్ చేసిన నేషన్స్ బెనిఫిట్స్ వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు హాజరై మాట్లాడుతూ.. ఉమన్ ఎంపవర్‌మెంట్ కోసం హాస్పిటల్ చేస్తున్న సేవలు కొనియాడారు. హాస్పిటల్ ఎండీ డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ.. సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి స్త్రీ మెనోపాజ్‌పై అవగాహన ఉండాలన్నారు. నేషన్స్ బెనిఫిట్స్ వారు రాందేవ్‌రావ్ ఆసుపత్రికి రూ. 5 లక్షల విరాళంగా అందించారు. ఫ్రెండ్స్ ఆఫ్ రాందేవ్ ఐటీ ప్రొఫెషన్ నేలపాలి రాజేంద్ర ప్రసాద్ పాల్గొని యోగా, ఫిజియోథెరపీ విభాగాన్ని ప్రారంభించారు. 200 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారు. ప్రముఖ వ్యాపారావేత్త సతీమణి సుజాత సూర్యరాజు పాల్గొని కార్యక్రమం నిర్వహణపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కుముదినీ దేవి స్కూల్ అండ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ అర్చన మొరే పాల్గొన్నారు.

ఆగుతూ.. సాగుతూ..!

రెండున్నరేళ్ల క్రితం నిధుల మంజూరు

- నెలన్నర క్రితం పనులు ప్రారంభం
- ఇండ్ల ముందు మెట్లు, ర్యాంప్‌లు తొలగింపు
- తర్వాత పత్తాలేని నిర్మాణం
- ఇది భగత్‌సింగ్‌నగర్ ప్రధాన రోడ్డు దుస్థితి
- ఇబ్బందుల్లో స్థానికులు, పట్టని అధికారులు



ఇండ్ల ముందు మెట్లు, ర్యాంప్‌లు తొలగించిన దృశ్యం

చింతల్: ‘కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న’ చందంగా తయారైంది భగత్‌సింగ్‌నగర్‌వాసుల పరిస్థితి. ఈ బస్తీలోని ప్రధాన రోడ్డు నంబర్-1లో సీసీ రోడ్డు కంకర తేలి గోతుల మయంగా మారింది. దీంతో సీసీ రోడ్డు వేసేందుకు రెండున్నరేళ్ల క్రితమే అధికారులు అంచనాలు రూపొందించి ప్రణాళికలు తయారుచేసి నిధులు కూడా మంజూరు చేశారు. అయితే రాజకీయ నాటకీయ పరిణామాల్లో భాగంగా రెండేళ్లుగా పనులు చేపట్టలేదు. ఇటీవల కొంతమంది స్థానికుల విజ్ఞప్తి మేరకు జీహెచ్‌ఎంసీ అధికారులు మళ్లీ ఫైల్ రీఓపెన్ చేసి అవే నిధులతో రోడ్డు వేసేందుకు అనుమతులు ఇచ్చారు. దీంతో నెలన్నర క్రితం సంబంధిత కాంట్రాక్టర్ వచ్చి రోడ్డు తవ్వకాలు చేపట్టి ఇండ్ల ముందు ఉన్న మెట్లు, ర్యాంప్‌లను కూలగొట్టి వెళ్లిపోయారు.

వర్షాకాలం ప్రధాన అడ్డంకి..

పనులు ప్రారంభం నుంచి ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలతో భగత్‌సింగ్‌నగర్ ప్రధాన రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. దీనికితోడూ ఇండ్ల ముందు ఉన్న మెట్లు, ర్యాంప్‌లు తొలగించడంతో నివాసితులు తమ ఇండ్లలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది.



గుంతలు, గతుకులతో భగత్‌సింగ్‌నగర్ ప్రధాన రోడ్డు

అక్రమ షెడ్డులతో మరికొంత ఆలస్యం..

భగత్‌సింగ్‌నగర్ ప్రధాన రోడ్డు 40 ఫీట్ల వెడల్పు. కానీ ఇక్కడ ఉంటున్న కొందరు ఇంటి యజమానులు రోడ్డుకిరువైపులా షెడ్లను నిర్మించి కిరాయిలకు ఇస్తుండడంతో అది కాస్తా 40 ఫీట్ల నుంచి 25 ఫీట్ల మేర తగ్గిపోయింది. కొంతమంది తాత్కాలిక రేకులతో నిర్మించుకుంటుండగా, మరి కొంతమంది పర్మినెంట్‌గా చైనీస్ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, చికెన్, మటన్ షాపులు, బ్యాంగిల్ స్టోర్స్ వంటివి ఏర్పాటు చేయడంతో పనులు మరింత ఆలస్యం అయ్యాయి. వీటిని తొలగించాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ కొంతమంది తొలగించగా, మరి కొంతమంది కాలం గడుపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ అధికారులు చొరవ తీసుకొని రోడ్డుకిరువైపులా వేసిన షెడ్ల తొలగింపుతో పాటు సీసీ రోడ్డు పనులు త్వరగా చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అభివృద్ధి నిరంతర ప్రక్రియ



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ పరిధి షిర్డీహిల్స్‌లో రూ.90 లక్షల నిధులలో వేసిన సీసీ రోడ్డును స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరితో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెండేళ్లలో గాజులరామారం సర్కిల్ పరిధిలో దాదాపు రూ. 25 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో షిర్డీ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి సత్య బాబు, కోశాధికారి బాలకృష్ణ, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, అడ్వకేట్ కమలాకర్, సుంకరి చందు, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందజేత

జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్‌గృహకల్పలో నివాసం ఉండే వడ్డే నర్సింహులు కరెంట్ పనిచేస్తుండగా విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వివేకానంద్ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి రూ.5 లక్షలు నష్టపరిహారం ఇచ్చేలా ఒప్పించారు. సదరు చెక్కును కార్పొరేటర్ జగన్‌తో కలిసి బాధిత కుటుంబానికి ఆదివారం అందజేశారు. నాయకులు వేమా రెడ్డి, వెంకటేశ్, మహంకాళి తదితరులు ఉన్నారు.

ఘనంగా నాగదేవత ఆలయ వార్షికోత్సవం



ఆనంద్‌గౌడ్‌ను సత్కరిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ దివాకర్

రంగారెడ్డినగర్: పంచశీలకాలనీలోని నాగదేవత ఆలయ సప్తమ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు అమ్మవారికి 12 కలశాలతో ద్వాదశ క్షీరాభిషేకం, 8 గంటలకు అలంకరణ, పుష్పార్చన, 9 గంటలకు అమ్మవారి దివ్యదర్శనం, సర్ప సుబ్రహ్మణ్య హోమం, మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతి చేపట్టారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం స్వీకరించారు. ఆలయ చైర్మన్ నందనం దివాకర్ ఆధ్వర్యంలో అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంగ శ్రీనివాస్‌గౌడ్‌ను సత్కరించారు, సాయంత్రం 6 గంటలకు దాతల సన్మానం, అమ్మవారి పల్లకీ సేవ తదితర పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, కమిటీ సభ్యులు మహేందర్ ముదిరాజ్, అనుముల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టరూ..!

జీడిమెట్ల: సుభాష్‌నగర్ డివిజన్ ఎస్‌ఆర్‌నగర్ జనప్రియ అపార్ట్‌మెంట్ గేటు ఎదుట డ్రైనేజీ పైప్‌లైన్ లీకై మురుగునీరు రోడ్డుపై పారుతోంది. ఈ విషయమై కుత్బుల్లాపూర్ సర్కిల్ మున్సిపల్ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.



అపార్ట్‌మెంట్ గేటు ఎదుట లీకవుతున్న మురుగునీరు

నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్



చెక్కును అందజేస్తున్న హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్: సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరంలాంటిదని కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లి పరిధిలోని వినాయక నగర్‌వాసి మొహమ్మద్ నబీ రసూల్ అన్సారీ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నిమ్స్‌లో చికిత్స పొందేందుకు ఆర్థిక సాయం అందించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డిని సంప్రదించాడు. ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడి శస్త్ర చికిత్స కోసం రూ.1,00,000 మంజూరు చేయించి సంబంధిత చెక్కును లబ్ధిదారుడికి ఆదివారం అందజేశారు.

ఓటు చోరీకి వ్యతిరేకంగా పోరాటం..

ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాటంలో భాగంగా సంతకాల సేకరణలో హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని కాపాడడం, ఎన్నికల పారదర్శకతను స్థాపించడం కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో బహదూర్‌పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్ధనోల సంజీవరెడ్డి, ఎస్‌ఎంసీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, దుడ్డు రాహుల్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు చోరీకి మద్దతుగా సంతకాల సేకరణ

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో ఎల్లమ్మబండ, జయశంకర్ కాలనీ ఫేజ్-2లోని జయ శంకర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఆదివారం కాలనీలో ఓటు చోరీకి మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి. జగదీశ్వర్‌గౌడ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ రామ్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ దేవానాయక్, సీనియర్ నాయకులు మహమ్మద్ గఫూర్, నరేశ్, సురేశ్, బుజ్జి కాలనీ వాసులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా వారియర్స్‌తో ఎమ్మెల్యే సమీక్ష

కూకట్‌పల్లి: వెంకట్రావునగర్ కమ్యూనిటీ హాల్‌లో నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్‌తో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ చేసిన పనులు, అదేవిధంగా నియోజకవర్గంలో పార్టీ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు ముందుకు తీసుకెళ్లేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. అలాగే రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించేలా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎవరెన్ని విమర్శలు చేసినా శాంతియుతంగా తిప్పికొట్టేలా అభివృద్ధితోనే సమాధానం చెప్పాలని, ఎక్కడా వ్యక్తిగత విమర్శలకు పోకుండా ముందుకు వెళ్లాలని సూచించారు.

వండర్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్‌లో సీఎంఆర్ విద్యార్థులు



విద్యార్థులతో ప్రిన్సిపాల్ నాగజ్యోతి, ఉపాధ్యాయ బృందం

కుత్బుల్లాపూర్: సూరారంలోని సీఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు వండర్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రపంచ రికార్డులు నమోదు చేశారు. కూకట్‌పల్లిలోని ఆర్‌కే కరాటే అకాడమీలో ఆదివారం జరిగిన పోటీల్లో 5 ఏళ్ల లోపు విభాగంలో విద్యార్థిని పర్ణికా సింగ్ 1:49 నిమిషాల్లో 200 కిక్‌లు చేసి రికార్డ్ సృష్టించింది. మరో విద్యార్థిని హసిత 4:50 నిమిషాల్లో పంచ్‌లతో 200 టైల్స్‌ను బద్దలు కొట్టింది. హైకోర్టు న్యాయవాది డాక్టర్ సుభాషిణి వండర్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్ సమన్వయకర్తగా వ్యవహరించారు. డబ్ల్యూన్ సీఎస్‌కేఐ ఇండియా స్టేట్ చీఫ్ గ్రాండ్ మాస్టర్ అమర్ సింగ్, తెలంగాణ స్టేట్‌చీఫ్ శిహాన్ రాజ్‌కుమార్ పోటీలను పర్యవేక్షించారు. విద్యార్థులు ఆకాష్ దీప్ బ్లాక్ బెల్ట్ 2వ డాన్, కృష్ణ కౌండిన్య – బ్లాక్ బెల్ట్ 1వ డాన్, వర్షిష్ణ–బ్లాక్ బెల్ట్ 1వ డాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగజ్యోతి మాట్లాడుతూ.. తమ పాఠశాల విద్యార్థులకు ఉత్తమ బోధనతో పాటు వివిధ క్రీడల్లో శిక్ష ఇస్తున్నామన్నారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం సంతోషంగా ఉందన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చింతల్: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సీబీడీ బోయిన్‌పల్లి ఏడీఈ శ్రీకాంత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ ఐడీపీఎల్ సబ్‌స్టేషన్ పరిధి ఓబులం ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు ఓబులం ఇండస్ట్రీస్, బాలానగర్ ఇండస్ట్రియల్ ఏరియా, ఈఎంఆర్ టెక్నాలజీ, రోబోటిక్స్ స్టీల్స్, సునీల్ ఇంజినీరింగ్, ఓబులం ఇండస్ట్రీస్, టిబ్కాన్ ఫీడర్ పరిధిలో టీప్కాన్ ఇండస్ట్రీస్ లైన్, ఎకో ప్యానల్స్, క్యూపీఎస్ ల్యాబ్స్, ఆంధ్ర ఇండస్ట్రీస్ లైన్ తదితర ప్రాంతాలు. బాలానగర్ ఫీడర్ పరిధిలో ఫతేనగర్, వాల్మీకినగర్, భగత్ సింగ్ పార్క్, శివశంకర్ కాలనీ, లాల్ బహదూర్ శాస్త్రినగర్, పిట్టలబస్తీ, చాపల మార్కెట్ సమీప ప్రాంతాలు. సాక్షి యూజీడీ ఫీడర్ పరిధిలో ఎస్‌వీసీఐ ఇండస్ట్రియల్ ఏరియా, సాక్షి ప్రింటింగ్ ప్రెస్, స్టీల్ సప్లయర్స్, ఏపీ టెక్ టవర్స్, హోమ్ స్టీల్స్ ఇండస్ట్రీస్, అగర్వాల్ స్టీల్స్ ఇండస్ట్రీస్, మెగా ఇంజినీరింగ్ గల్లీలు. ఎస్‌వీసీఐ ఫీడర్ పరిధిలో ఐడీపీఎల్ ఇండస్ట్రీస్, ఎస్‌ఎస్ బాలానగర్, బిగ్ బాస్కెట్ లైన్, ఏజే పాలిమర్స్, టిబ్కో ఇండస్ట్రీస్, సుదర్శన్ ఎంటర్‌ప్రైజెస్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పారిశ్రామికవేత్తలు, సమీప కాలనీల ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

చుక్కల మందుకు చక్కటి స్పందన

- 70,369 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సిబ్బంది

దుండిగల్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గంలో మొత్తం 76,670 మంది చిన్నారులు ఉండగా 3 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు, వలంటీర్లు 70,369 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పలు ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.



కుత్బుల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



పోలియో చుక్కలు వేస్తున్న దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్



బాచుపల్లి సాయినగర్‌లో ..



సంజయ్‌గాంధీనగర్‌లో..



దుండిగల్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి..



అంగడిపేట్‌లో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు..



గాంధీనగర్ రాఘూర్ హైస్కూల్‌లో డాక్టర్ జ్యోతి..



నిజాంపేట్‌లో వైద్యాధికారి స్వర్ణలత..